

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



సోమవారం, 10 మార్చి 2025

## ఆవిర్భావ సభకు ఆడపడుచులకు వినూత్న ఆహ్వానం



*** బొట్టు పెట్టి పిలిచేలా ఆహ్వాన పత్రిక**

*** ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన పార్టీ పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

శతఘ్ని న్యూస్: పిఠాపురం వేదికగా జనసేన పార్టీ ఘనంగా నిర్వహించనున్న 12వ ఆవిర్భావ సభకు మహిళలను ఆహ్వానించేందుకు వినూత్న కార్యక్రమానికి పార్టీ శ్రీకారం చుట్టింది. ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి ఆడపడుచులను ఆహ్వానించేలా ప్రత్యేకంగా రూపొందించిన బొట్టు స్టిక్కర్లతో కూడిన ఆహ్వాన పత్రికను ఆదివారం పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు కాకినాడ కంట్రోల్ రూమ్ లో ఆవిష్కరించారు. పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి తరపున ఆడపడుచులను ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి సభకు ఆహ్వానించేలా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా శ్రీ మనోహర్ గారు వీర మహిళలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ శ్రీ పిడుగు హరిప్రసాద్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ , కాకినాడ రూరల్ శాసన సభ్యులు శ్రీ పంతం నానాజీ, మాజీ మంత్రి శ్రీమతి పడాల అరుణ, మాజీ శాసనసభ్యులు శ్రీ పెండెం దొరబాబు, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీ తోట సుధీర్, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీమతి పాలవలస యశస్వి, పార్టీ నాయకురాలు శ్రీమతి రావి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఖూనీలు చేసి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారు



*** సొంత ఆస్తులు పెంచుకోవడానికి వైసీపీ నాయకులు ప్రజలను ఇబ్బంది పెట్టారు**

*** జగ్గంపేటలో గ్రావెల్ కోసం కొట్టుకున్నారు**

*** ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందిస్తున్నాం**

*** శ్రీ పవన్ కళ్యాణ్ చొరవతో పల్లె రోడ్లకు మహర్దశ**

*** పండగలా జనసేన పార్టీ ఆవిర్భావ సభ నిర్వహిద్దాం**

*** ఊరూవాడా కదిలి వచ్చేలా చేద్దాం**

*** జగ్గంపేటలో ఆవిర్భావ సభ సన్నాహక సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్**

శతఘ్ని న్యూస్: 'వైసీపీ నాయకులు గత ఐదేళ్లు దుర్మార్గంగా పాలించారు. సొంత ఆస్తులను పెంచుకోవడానికి ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న గ్రావెల్ ను ఏ విధంగా దోచుకున్నారో... గ్రావెల్ కోసం శాసనసభ్యులు ఏ విధంగా కొట్టుకున్నారో మనందరం చూశాం. స్థానిక వైసీపీ నాయకులు గ్రావెల్ పై వచ్చిన సంపాదన గురించి ఆలోచించారు తప్ప ... యువతకు ఉద్యోగాలు కల్పించాలనే ఆలోచన చేయలేద'ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని అన్నారు. శనివారం రాత్రి జగ్గంపేటలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆవిర్భావ సభ విజయవంతం చేయడంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "రాష్ట్ర రాజకీయాల్లో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తోంది. మన అధినాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రిగా ఎలా విధులు నిర్వర్తిస్తున్నారో మనం చూశాం. గత ప్రభుత్వ పాలనలో ఎప్పుడైనా పల్లెల్లో పండగ వాతావరణం చూశామా..? శ్రీ పవన్ కళ్యాణ్ గారు పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న ఈ ఎనిమిది నెలల కాలంలో గ్రామాల్లో 3300 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు వేశారు. ఒకే రోజు 13371 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నాయకత్వం అంటే ఆ విధంగా ఉండాలి. ప్రజల పక్షాన బలమైన నిర్ణయం తీసుకోవాలి.

* వివేకా హత్య కేసులో సాక్షుల మరణం అనుమానాస్పదం

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యపై ఒక వైపు విచారణ కొనసాగుతుంటే... మరో వైపు ఆ హత్యకు సంబంధించిన సాక్షులు ఒక్కొక్కరుగా అనుమానాస్పద రీతిలో మరణిస్తున్నారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేస్తాం. తూర్పుగోదావరి జిల్లాలో ఒక శాసనమండలి సభ్యుడు తన మాజీ డ్రైవర్ ను చంపి డోర్ డెలివరి చేశాడు. ఐదేళ్లు దౌర్జన్యంగా వ్యవహరించిన ఇలాంటి వ్యక్తులు ఇప్పుడు ప్రజాస్వామ్యం, పరిపాలన గురించి మాట్లాడుతున్నారు. జనసేన పార్టీ ఎప్పుడూ విలువలతో కూడిన రాజకీయమే చేస్తుంది. అన్నవరంలో వారాహి యాత్ర మొదలైనప్పుడు ప్రజలకు అండగా ఉంటామని మాట ఇచ్చాం. మాటకు కట్టుబడి ఆర్థిక పరిస్థితులు ఇబ్బందిపెడుతున్నా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నాం. దీపం–2 పథకం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఇప్పటి వరకు రూ. 900 కోట్లు ఖర్చు చేసి 96 లక్షల లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించాం. వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు ఇవ్వలేమని గత ప్రభుత్వం అంటే... వాలంటీర్లు లేకపోయినా కూటమి ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీనే వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు అందిస్తోంది. గత ప్రభుత్వం రైతులకు రూ.1674 కోట్ల ధాన్యం బకాయిలు పెండింగ్ పెడితే ... కూటమి ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోనే బకాయిల సొమ్ము రైతుల ఖాతాల్లో జమ చేశాం. గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొన్న 24 గంటల్లోనే అన్నదాతల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నాం. ఒక్క ఖరీఫ్ సీజన్ లోనే రూ. 7800 కోట్ల విలువైన ధాన్యం కొనుగోళ్లు చేశాం. రూ. 7752 కోట్లు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమచేశాం.

* మీ అందరి కష్టంతోనే మాకు పదవులు

2014లో జనసేన పార్టీ ప్రస్థానం మొదలైనప్పుడు ఎవరూ పదవుల కోసం ఆలోచన చేయలేదు. ఈ రోజు మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులుగా అసెంబ్లీలో కూర్చున్నాం అంటే దానికి ప్రధాన కారణం జన సైనికులు, వీర మహిళలు క్షేత్రస్థాయిలో పడిన కష్టం. మీరు లేనిదే మేము లేము. మీరందరూ క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేసి మేము గెలిచేలా చేశారు. పార్టీలో నాయకులు ఉన్నా లేకపోయినా జనసేన జెండా పట్టుకొని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేశారు. మీలాంటి జన సైనికులు, వీరమహిళలకు కృతజ్ఞతలు చెప్పడానికే ఈ సభ. పండగ వాతావరణంతో సభను నిర్వహిద్దాం. మన అధినాయకుడు ప్రాతినిధ్యం వహిస్తోన్న పిఠాపురంలో ఈ సభను నిర్వహిస్తున్నాం. ఊరూవాడ అంతా సభకు తరలి వచ్చేలా చూసి సభను జయప్రదం చేద్దామ"న్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే శ్రీ పంతం నానాజీ, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ శ్రీ తుమ్మల బాబు, జగ్గంపేట నియోజకవర్గ ఇంఛార్జి శ్రీ తుమ్మలపల్లి రమేష్, మండపేట నియోజక వర్గ ఇంఛార్జి శ్రీ వేగుళ్ళ లీలాకృష్ణ, ఆవిర్భావ సభ జగ్గంపేట నియోజక వర్గ సమన్వయకర్తలు శ్రీ అక్కల గాంధీ, శ్రీ పెతకంశెట్టి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.






SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 10 మార్చి 2025

ADITYA HOSPITALS
ఆదిత్య హాస్పిటల్స్
మల్టీ స్పెషాలిటీ క్లినిక్
Dr. SATHEESH KUMAR ADDANKI
MBBS, MD, DNB, FCD
PHYSICIAN & DIABETOLOGIST
Dr. VENEELA PASUPULETI
MBBS, DGO, DNB
GYNAECOLOGIST & OBSTETRICIAN
Our Services
• Specialized Diabetic Care
• Diabetic Foot /wound Care
• Pregnancy / Infertility
• Women Health Problems
• Covid Care / Home Quarantine Package
• Health Checkup / Cancer Screening
• Elderly Care / BP / Thyroid Disorders
• Asthma, Heart, Kidney & Liver Diseases
• Covid Home Quarantine Care
• Online Video Consultation
• For Appointments / Emergency
+91 720 720 0604 / 05
LAB / ECG / 2D ECHO / Pharmacy Services
Home Blood Sample Collection 720 720 0605
TIMINGS:
Mon to Sat : 9am-2pm & 5pm-9pm
Sun: 10am-12pm (Appointments Only)
MIG - 281, Mahaveer Towers, Near Preeti Urology Hospital, Road No.4, KPHB, Hyderabad - 500 072

# ఆవిర్భావ దినోత్సవానికి ఉప్పెనలా తరలి రండి!



శతఘ్ని న్యూస్: ఆవిర్భావ దినోత్సవానికి ఉప్పెనలా తరలి రండి అని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు – మార్చి 14వ తేదీన పిఠాపురంలో జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవానికి జనసైనికులు ఉప్పెనలా తరలి రావాలని కోరారు. తణుకు నియోజకవర్గం జనసైనికులతో అత్తిలిలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ సన్నాహ సభలో ఆయన మాట్లాడారు. ప్రతి జనసైనికుడు ఓ సైనికుడిలా పనిచేయాలి అని సూచిస్తూ, ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక ఏర్పాట్లు: తనుకు, అత్తిలి, ఇరగవరం మండలాల్లో కోఆర్డినేషన్ కమిటీలు ఏర్పాటు చేసి, బ్రహ్మాండమైన జన సమీకరణ చేపట్టాలని సూచించారు. ఆవిర్భావ దినోత్సవానికి హాజరయ్యే జనసైనికుల కోసం ప్రత్యేక బస్సులు, కార్లు అందుబాటులోకి తేవాలని పేర్కొన్నారు. మార్గమధ్యంలో మంచినీరు, ఆహారం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. బస్సు లేదా కార్లు అవసరమైన ప్రాంతాలను ముందుగా తెలియజేస్తే, బొలిశెట్టి శ్రీనివాస్ గారు స్వయంగా వాహనాలు అందించేందుకు ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గం అత్తిలి మండలం జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ సభ సన్నాహక సమావేశం




శతఘ్ని న్యూస్: మార్చి 14న పిఠాపురం చిత్రాడ గ్రామం జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాట్లు పరిశీలన, సూచనలు గురించి జనసేన పి.ఏ.సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ మరియు పంతం నానాజీ ల సమక్షంలో కాకినాడ కంట్రోల్ రూమ్ లో జరిగిన సమావేశంలో పాల్గొన్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి, ఫి.ఏ.సి మెంబెర్ శ్రీమతి పడాల అరుణ, జనసేన నాయకులు ఆవిర్భావ సభ లాజిస్టిక్ కమిటీ మెంబెర్ గురాన అయ్యలు, మరియు విజయనగరం మరియు గజపతినగరం టౌన్, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కాట్వా ఆధ్వర్యంలో మహిళా గురువులకు సన్మానం



శతఘ్ని న్యూస్: ఉపాధ్యక్షులు సుబ్బారావు, సిటీ అధ్యక్షులు రవీంద్ర మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా నెల్లూరు బలిజ భవన్, బాలాజీ నగర్ నందు ఆదివారం సాయంత్రం మహిళా గురువులను ఘనంగా సత్కరించటం జరిగింది. ఆహ్వానం మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, వారి సతీమణి విజయలక్ష్మి డాక్టర్ పోకల రవి, హైకోర్టు లాయర్ శ్రీరామ్ తో కలిసి పాల్గొనడం జరిగింది. కూటమి ప్రభుత్వానికి బలంగా పనిచేశామని లోకల్ బాడీ ఎలక్షన్లు ఏవైనా కూడా వ్యవస్థాపరంగా మద్దతుగా నిలుస్తామని సందర్భంగా అసోసియేషన్ వారు తెలిపారు. అనంతరం అతిధులతో కాట్వా క్యాలెండర్, టీచర్స్ పాకెట్ బుక్ ను ఆవిష్కరించారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష



శతఘ్ని న్యూస్: కాకినాడ: మార్చ్ 14న జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నేపథ్యంలో, కాకినాడ కంట్రోల్ రూం వద్ద జనసేన పార్టీ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్, కడప అసెంబ్లీ ఇంచార్జ్, రాష్ట్ర క్రౌడ్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు సుంకర శ్రీనివాస్ పార్టీ కార్యాచరణపై చర్చించారు. ఆవిర్భావ సభ ఏర్పాట్లు మరియు క్రౌడ్ మేనేజ్మెంట్ విజయవంతమైన సభ నిర్వహణ కోసం ముఖ్య సూచనలు, సలహాలు పార్టీ కార్యకర్తల సమీకరణ మరియు సంఘటన ప్రణాళికలు ఈ సమావేశంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా విజయవంతం చేయాలన్న లక్ష్యంతో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని చారిత్రాత్మకంగా చేయడంలో ప్రతి కార్యకర్త తన వంతు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## జనసేన ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ



శతఘ్ని న్యూస్: విశాఖపట్టణం, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురంలో ఈ నెల 14వ తేదీన జరగబోయే కార్యక్రమంలో నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, మరియు వార్డు ప్రజలు పాల్గొనాలని అబ్దుల్ ఖాదర్ జిలాని ఆధ్వర్యంలో ఆటో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 66వ వార్డు జనసైనికులు చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ కూడా చేయబడింది. ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఖాదర్ జిలాని, కృష్ణ, అన్సార్ వలి, జేమ్స్ స్వామి, ఆదర్శ్, బాషా, శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## న్యూ కొత్తపల్లి మండలం 2వ రోజు ఆవిర్భావ సభ ప్రచారం



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం, న్యూ కొత్తపల్లి మండలం 2వ రోజు ప్రచార కార్యక్రమంలో కొత్త ఇసుకపల్లి, నాగులపల్లి, రమణక్కపేట, రామ రాఘవపురం, శ్రీరామపురం, కోనపిపేట, శీలం వారి పాలెం, కొత్తమూలపేట, తమయ్యపేట. పలు గ్రామములో చేపట్టినటువంటి కార్యక్రమం జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ ప్రచారంలో నాయకులు ఇచ్చాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి దాసరి రాజుకి సన్మానం చేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం ఈస్ట్ గోదావరి డెల్టా చైర్మన్ సునీల్ కుమార్, తెలగసెట్టి వెంకటేశ్వరరావు, జ్యోతిల శ్రీనివాస్, అప్పాజీ, ఇచ్చాపురం నియోజకవర్గం ఐ.టి కో–ఆర్డినేటర్ కాళ్ల దాలయ్య, పిఠాపురం పలు గ్రామాల స్థానిక నాయకులు వీరబాబు, మళ్ళీ బాబు, కొండలరావు, సత్యానంద్ రెడ్డి, రాఘవ, సత్తిబాబు, జగన్, శివాజీ, బాపన దొర, కళ్యాణ్, రాజేష్, రాంబాబు, శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇచ్చాపురం నుంచి సంతోష్ కుమార్, బన్నీ, వీర మహిళలు జనసైనికులు ప్రచారంలో పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 10 మార్చి 2025




## మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది: బొమ్మిడి నాయకర్

శతఘ్ని న్యూస్: మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు. ఆదివారం నరసాపురం పట్టణం, ఎమ్మెల్యే కార్యాలయంలో, వేటకు వెళ్లే మత్స్యకారుల బోట్లకు, ప్రభుత్వం అందించే డీజిల్ పై సబ్సిడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా విప్ నాయకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మత్స్యకారుల జీవనోపాధికి అన్నివిధాల సహకరిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మత్స్యకారుల జీవన స్థితిగతులను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారుల బోట్లకు డీజిల్ పై అందిస్తున్న రాయితీని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, ప.గో జిల్లా మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు మరియు జనసేన-టిడిపి-బిజెపి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.






## ఛలో పిఠాపురం పోస్టర్ విడుదల చేసిన తిరుపతి ఎమ్మెల్యే



శతఘ్ని న్యూస్: తిరుపతి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతుల మీదుగా ఛలో పిఠాపురం పోస్టర్ ని ఎమ్మెల్యే కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల మార్చి 14 వ తేదిన 12వ ఆవిర్భావ సభని విజయవంతంగా పూర్తి చేయాలని, వేల సంఖ్యలో పిఠాపురం సభా ప్రాంగణానికి చేరుకోవాలని కోరారు. పవన్ కళ్యాణ్ తన వృత్తికి న్యాయం చేస్తున్నారని పేద బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం చేయడమే ఆయన లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని పేర్కొన్నారు. ఆవిర్భావ సభకి విచ్చేయుచున్న జనసైనికులకు, వీర మహిళలకు, నాయకులకు వసతులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ భానుచంద్ర రెడ్డి, జానకి రాంరెడ్డి, రాజా రెడ్డి, ఉదయ్ ముదిరాజ్, జనసైనికులు పాల్గొన్నారు.

## సింగరాయకొండలో “ఛలో పిఠాపురం” పోస్టర్ ఆవిష్కరణ




శతఘ్ని న్యూస్: కొండపి నియోజకవర్గంలో ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు కలిసి నడిచిన జనసైనికులు, వీరమహిళలు సగర్వంగా వేడుక చేసుకుందామని, పిఠాపురంకి మార్చి 14న రానున్న జనసేన ఆవిర్భావ సభకు తాము అందరితో కలిసి చేరాలని కోరారు. వంద శాతం స్టైక్ రేటుతో విజయం సాధించిన తర్వాత మార్చి 14న చిత్రాడ, పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ సభకి జనసేన మద్దతుదారులు, నాయకులు, వీర మహిళలు హాజరుకావాల్సిందిగా సింగరాయకొండలో జనసేన పార్టీ కార్యాలయంలో “ఛలో పిఠాపురం” పోస్టర్ ఆవిష్కరించారు. పది సంవత్సరాలపాటు సామాన్య ప్రజల సమస్యలను ప్రశ్నించిన పవన్ కళ్యాణ్ గత ఆవిర్భావ సభలో ఈసారి గెలిచి వేడుక చేసుకుందాం అని చెప్పారు. 100% విజయాన్ని సాధించిన జనసేన నాయకులు, వీర మహిళలు భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. పిఠాపురంలో అభివృద్ధిని చూసిన జనసైనికులు సగర్వంగా ఈ వేడుకకు హాజరు కావాలని కోరారు. కొండపి నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో జనసేన నాయకులు 12వ ఆవిర్భావ వేడుకకు వెళ్లనున్నట్లు, బస్సులు, ఆహార సదుపాయాలు అందిస్తున్నట్లు సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు.




## జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం!




శతఘ్ని న్యూస్: ఉరవకొండ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ గౌతమ్ కుమార్ పార్టీ కార్యకర్తలను ఏకీకృతం చేసి, అందరితో కలిసి ఈ వేడుకను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మార్చి 14వ తేదీన పిఠాపురంలో జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయాలని కోరుతూ, ఆదివారం ఉరవకొండ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతమ్ కుమార్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, బెలుగుప్ప మండల అధ్యక్షుడు సుధీర్, నాయకులు రమేష్, మణి కుమార్, సాయి, ధనుంజయ, నీలకంఠ, బోగేష్, వంశీ, రఘు, సోము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం ప్రత్యేక పత్రికలను ఆవిష్కరించారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 10 మార్చి 2025




## తెలంగాణ సమన్వయ కమిటీ సమావేశం



శతఘ్ని న్యూస్: హైదరాబాద్, 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి మరియు తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మాదాపూర్ ఆఫీస్ లో తెలంగాణ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి రామ్ తాళ్లూరి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం, కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, జనసేన విద్యార్థి విభాగం అధ్యక్షులు సంపత్ నాయక్, రాష్ట్ర వీరమహిళా అధ్యక్షురాలు ఎం కావ్య, ప్రధాన కార్యదర్శి శిరీష, ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జి సైదాల శ్రీనివాస్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి నిహారిక తదితర నాయకులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ సభ సన్నాహక సమావేశాలు



శతఘ్ని న్యూస్: రాజోలు: మార్చి 14వ తేదీన పిఠాపురం – చిత్రాడలో జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయడానికి మామిడికుదురు మండలం (7 గ్రామాలు) గోగన్నమఠం గ్రామంలో మరియు రాజోలు మండల కేంద్రంలో మండల స్థాయి సన్నాహక సమావేశాలు నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు నియోజకవర్గ శాసనసభ్యులు దేవ వరప్రసాద్, ఆవిర్భావ సభ నియోజకవర్గ పరిశీలకులు, మాల కార్పొరేషన్ స్టేట్ ఛైర్మన్ పెదపూడి విజయ కుమార్.ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు దేవ వరప్రసాద్ మాట్లాడుతూ.. అత్యధిక సంఖ్యలో గ్రామాల నుంచి కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. బస్సు సదుపాయం, భోజన ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలియజేశారు. పెదపూడి విజయ కుమార్ మాట్లాడుతూ.. జనసేన పార్టీలో రాజోలు నియోజకవర్గంకి ప్రత్యేక స్థానం ఉందని, దీనిని మరింత బలపరిచేలా పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. జనసేన నేతలు, కార్యకర్తలు, వీరమహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆవిర్భావ సభను చారిత్రాత్మకంగా చేయాలన్న ఉత్సాహంతో కార్యకర్తలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు.



## జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి: సోమరౌతు అనూరాధ

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతంగా జరపాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనూరాధబ్రహ్మం పేర్కొన్నారు. ఆదివారం వేమూరు మండలంలోని వరాహపురం గ్రామంలో ఆవిర్భావ సభకు సంబంధించి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె ఈనెల 14వ తేదీన జనసేన ఆవిర్భావ సభ పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో జరగనుందని తెలిపారు. ఈ సభకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, పలువురు రాష్ట్ర నాయకులు, మంత్రులు హాజరయ్యే అవకాశం ఉందని, ఆ సభను విజయవంతం చేయాలని జనసైనికులు, వీర మహిళలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మందా జనార్ధన్ మాట్లాడుతూ, జనసేన ఆవిర్భావ సభకు తమ పార్టీ పూర్తి సహాయం అందిస్తుందని, ప్రతీ ఒక్కరు చిత్రాడ గ్రామంలో జరిగే సభకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఎల్లమాటి దాసు, బిజెపి వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడు వెలివెల సాంబశివరావు, క్రాప అనిల్, ఎల్లమాటి కృపారావు తదితరులు పాల్గొన్నారు.








# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 10 మార్చి 2025


## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



శతఘ్ని న్యూస్: కేంద్ర మంత్రివర్యులు, గుంటూరు పార్లమెంట్ సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో చినపలకలూరు గ్రామం నుండి తుమ్మల ఏడుకొండలుకి 62800/- అలానే తుమ్మల పాలెం గ్రామం నుండి బందారు వినాయక్ కి 50250/- రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కర్యక్రమంలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి దేగల లక్ష్మణ్ మాట్లాడుతూ పేదలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మరోసారి రుజువైంది అని, ఈ చెక్కులను అందించినందుకు మా ఎంపీ మరియు ఎమ్మెల్యేలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. లబ్దిదారులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ మాకు రావటానికి అహర్నిశలు కృషి చేసిన దేగల లక్ష్మణ్ కి మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను ఘనంగా సన్మానించిన ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృషితో గుంటూరు నగరం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆనందాన్ని వ్యక్తం చేసారు. తొమ్మిది నెలల్లోనే నగరాభివృద్ధికి కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకురావడంలో పెమ్మసాని విజయాన్ని అందుకున్నారు. ఆదివారం బృందావన్ గార్డెన్స్ లోని ఎంపీ కార్యాలయంలో జనసేన నేతలు పెమ్మసానిని కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలతో చేసిన హామీలను నెరవేర్చేందుకు పెమ్మసాని నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్న పెమ్మసాని ఆదర్శంగా ఉండాలని పేర్కొన్నారు. ఆయన గత దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులకు మార్గం చూపిస్తున్నారని తెలిపారు. మూడు వంతెనల నిర్మాణం, నాలుగు లైన్ల రహదారులు, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి వంటి ఎన్నో ప్రాజెక్టులకు నిధులు తీసుకొచ్చి వాటిలో ఎన్ఆర్ఐలను భాగస్వామ్యులను చేసిన పెమ్మసాని కృషిని ప్రశంసించారు. ప్రజల ఆశీస్సులతో పాటు భగవంతుని ఆశీస్సులు ఆయనపై ఎప్పటికీ ఉండాలని ఆళ్ల హరి ఆకాంక్షించారు. పెమ్మసానిని సన్మానించిన వారిలో రెల్లి నేత సోమి ఉదయ్ కుమార్, టీడీపీ నాయకులు ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ తెలంగాణ ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ మరియు నల్గొండ జిల్లా ఇంచార్జి మేకల సతీష్ రెడ్డి ఆదేశాల మేరకు మార్చి 14 జనసేన పార్టీ12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఛలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. జనసేన పార్టీ నాయకులు షేక్ హసన్ మియా, గాజునాబోయిన సైదులు యాదవ్ మాట్లాడుతూ మార్చ్ 14, 2014 పార్టీ స్థాపించిన నాటి నుండీ నేటి వరకు పవన్ కళ్యాణ్ అధ్వర్యంలో జనసేన పార్టీ ఎన్నో ప్రజా పోరాటాలు చేసినందుకు ప్రజల మద్దతుతో 100శాతం గెలుపు సాధించి చరిత్ర సృష్టించిందని, అందుకే ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయోత్సవ ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకుంటున్న మని తెలిపారు. ఈ సభకు హుజుర్నగర్ నుండీ కార్యకర్తలు భారీగా రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యం, ఉదయ్, నాగరాజు, అల్లాఉద్దీన్, పవన్, చిలకరాజు గోపి, ములకలపల్లి హరి, రాజు, ప్రవీణ్, వేణు, పుష్ప పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ ఆవిర్భ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ నగర అధ్యక్షులు తోట సుధీర్ ఆదేశాల మేరకు 21 డివిజన్ అధ్యక్షుడు మండపాక దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు చిక్కం సూరిబాబు మరియు 21 డివిజన్ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ పోస్టర్‌ను స్థానిక అమ్మవారి గుడిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ కాకినాడ సిటీ సమన్వయకర్త పీలా రామకృష్ణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ కోసం ఓటు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మార్చి 14న జరగబోయే ఆవిర్భావ సభకు హాజరయ్యేలా ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దుగ్గన బాబ్జి, 20 డివిజన్ అధ్యక్షులు బసవ నాగబాబు, వీరమహిళ దుర్గాశెట్టి, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ దానేటి శ్రీధర్ జన్మదిన వేడుకలు

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా ప్రముఖ వైద్యులు& జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ జన్మదిన వేడుకలలో ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డా.విశ్వక్సేన్ గారు పాల్గొని డాక్టర్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ప్రజలకు మరింత చేరువై విస్తృతంగా సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నియోజకవర్గ జనసేన నాయకులు కొండా ఉదయ్ శంకర్, గురుప్రసాద్, శ్రీకాకుళం జిల్లా జనసేన కార్యదర్శి వడ్డాది శ్రీను, దాసరి బలరాం, లావేరు మండల జనసేన నాయకులు కాకర్ల బాబాజీ, జనసైనికులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

సోమవారం, 10 మార్చి 2025







## వీరమహిళలను సత్కరించిన ప్రేమకుమార్

శతఘ్ని న్యూస్: కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ గారి ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్‌లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వీర మహిళా విభాగం మహిళలతో కలిసి ప్రత్యేక వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు, టిటిడి బోర్డు సభ్యుడు మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, వీర మహిళా అధ్యక్షురాలు కావ్య మండపాక హాజరయ్యారు. అలాగే, ప్రత్యేక అతిథులుగా గ్రేటర్ హైదరాబాద్ జనసేన పార్టీ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, దామోదర్ రెడ్డి, సంపత్ నాయక్, వీర మహిళ శిరీష, హైకోర్టు అడ్వకేట్ యామిని చంద్రిక పాల్గొన్నారు. వీరందరూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వీర మహిళలను శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్, మహేందర్ రెడ్డిలు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో వీర మహిళలు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా ప్రశ్నించాలని, ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆధునిక యుగంలో మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ, కుటుంబ నిర్మాణంలో, పిల్లల సంరక్షణలో, పెద్దల బాగోగులలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. మహిళా శక్తి అసాధారణమైనదని, వారు ఎక్కడ పనిచేసినా ఆ ప్రదేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళల ప్రాముఖ్యతను గుర్తించి వారికి రాజకీయ రంగాలతో పాటు అన్ని రంగాల్లో సముచిత అవకాశాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో వీర మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి, ముంతాజ్, స్వప్న, శిరీష, గాలి అనిత, వెంకటలక్ష్మి, మల్లేశ్వరి, ద్రాక్షాయణి, పుష్పలత, ఇతర వీర మహిళలు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ మనుగడ కోసమే వైసీపీ యువత పోరు: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, జనాదరణ కరువై ఉనికి వైసీపీ చేస్తున్న డ్రామాలను ప్రజలు తిప్పికొడుతున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ నెల 12వ తేదీన "యువత పోరు" పేరుతో వైసీపీ ధర్నాలకు పిలుపునిచ్చిందని, గతంలో ప్రజాదరణ లేని కారణంగా ఫీజు పోరు పేరుతో నిర్వహించతలపెట్టిన కార్యక్రమాలు వాయిదా పడ్డాయని గుర్తు చేశారు. దాన్ని పేరు మార్చి తిరిగి యువత పోరుతో కొత్త వీధినాటకాలకు తెరతీస్తున్నారని విమర్శించారు. వైసీపీ సీనియర్లు ఒక్కొక్కరు వైసీపీకి గుడ్‌బై చెబుతుంటే, వలసలను నివారించడంలో విఫలమైన జగన్ పార్టీ మనుగడ కోసం కూటమి ప్రభుత్వంపై ఆందోళనలు చేపడుతున్నారని బాలాజి వెల్లడించారు. గత 5 ఏళ్లకు రూ.4,271 కోట్లు ఫీజు బకాయిలు పెట్టిన వైసీపీ అధినేత జగన్, విద్యార్థుల కోసం పోరాటం చేస్తానని చెప్పటం హాస్యస్పదంగా వుందని. విద్యార్థులు, యువత జీవితాలతో ఆడుకోవటానికి యువత పోరుతో అంటూ మరో కొత్త డ్రామాకు తెరతీస్తున్నారని ఎద్దేవా చేశారు..వైసీపీ నాయకులు ఉనికి కోసం చేసే దొంగ పోరులను యువకులు, విద్యార్థులు నమ్మటానికి సిద్దంగా లేరని తెలిపారు. వైసీపీ పాలనలో ఎంతో మంది విద్యార్థులను ఫీజు విషయంలో కళాశాల యాజమన్యాలు వేధించాయని, కొన్ని చోట్ల హాల్ టిక్కెట్లు నిలిపివేసి, పరీక్షలు రాయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేశారని గుర్తు చేశారు. ఏడు లక్షల మంది విద్యార్థులను వైసీపీ ప్రభుత్వం విద్యకు దూరం చేసిందని ఆరోపించారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతకు ద్రోహం చేశారని బాలాజి గుర్తు చేశారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో లక్షల మంది నిరుద్యోగులు జగన్ చేతిలో వంచనకు గురయ్యారని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీ, యువకుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వెల్లడించారు. రాష్ట్రం లోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఇప్పటికే అనేక పథకాలు ప్రవేశపెట్టిందని వివరించారు. ఇందులో భాగంగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారని, 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చేయనున్నారని చెప్పారు. విద్యార్థులు, యువత గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని, ప్రచార ఆర్భాటం కోసం, పార్టీ మనుగడ కోసం చేసే యువత పోరులో విద్యార్థులు, యువత మద్దతు ఇవ్వరని వెల్లడించారు.

## ఛాంపియన్స్ ట్రోఫీలో రెపరెపలాడిన జనసేన జెండా




శతఘ్ని న్యూస్: దుబాయ్, ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ లో గల్ఫ్‌సేన జనసేన జసైనికులు దుబాయ్ స్టేడియంలో జనసైనికులు నున్నం రాజేష్, పొట్టిపోతు సుబ్రహ్మణ్యం, యెర్రంశెట్టి వెంకటేష్ జనసేన జెండా రెపరెపలాడించారు.

## హలో కడప.. ఛలో పిఠాపురం...

### కడప పార్లమెంట్ సమన్వయకర్త తాతంశెట్టి నాగేంద్ర

శతఘ్ని న్యూస్: కడప జనసేన నాయకులు జీవీ రమణ మరియు తుంగ రమణయ్య ఆధ్వర్యంలో పండ్రా రంజిత్ కుమార్ అధ్యక్షతన కడప పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త తాతంశెట్టి నాగేంద్ర ముఖ్య అతిథిగా కడప జిల్లా జనసేన సమన్వయ సమావేశం దేవుని కడప కాలవ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసి కార్యకర్తలకు చలో పిఠాపురం జనసేన ఆవిర్భావ సభ గురించి దిశ నిర్దేశం చేశారు మొదట సంధ్య సర్కిల్ నుంచి దేవుని కడప వరకు రాష్ట్రంలోనే ప్రప్రదంగా జనసేన ఆవిర్భావ సభ బైకు ర్యాలీ కడపలో భారీ ఎత్తున నిర్వహించి తిరుమల తొలి కడప్ప దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఛలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ పార్టీ నేతలు, కార్యకర్తలు హలో కడప–ఛలో పిఠాపురంతో కధం తొక్కడాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. 14వ తేదిన కోట్లాది మంది ప్రజల్లో కడప ప్రత్యేకతను చాటుకునేలా శ్రేణులు ముందుకు రావడం హర్షణీయమని తెలిపారు. కడపలో ఇంత పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించేందుకు కృషి చేసి ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, ఇదే ఉత్సాహంతో పిఠాపురంలో జరిగే పార్టీ ఆవిర్భావ సభలో పాల్గొనాలన్నారు. ఈనెల 13న జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి బయలుదేరే బస్సుల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని మనందరి అభిమాన నాయకుడు పవన్ కళ్యాణ్ కు సంఘీభావం తెలియజేయాలని ఆయన సూచించారు. అనంతరం పార్టీ నేతలు జి. వి రమణ, తుంగ రమణయ్య ఇతర నేతలు మాట్లాడుతూ పిఠాపురం సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి వస్తాయని, ఇందుకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తున్న తాతంశెట్టి నాగేంద్రకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ వైస్ చైర్మన్ ఉదయశ్రీ, సీనియర్ నాయకులు వేణు రెడ్డి, నాగార్జున, హరీష్, శివ కళ్యాణ్, అబ్బన్న గారి రాజగోపాల్, మాలె శివ, గోగు భరత్ గజ్జల సాయి, ఉంగరాల విజయ్, తిరుమల శెట్టి సిద్ధార్ధ, నాగరాజ్, ఆకుల గోపి, శేషు రాయల్, బసెట్టి స్వరూప్, వినయ్, తేజ, సాయికృష్ణ, బాలు, కుమార్ నాయక్, రామ్ సిద్ధు, యువరాజ్ రాము, గౌస్ లాజం, దాదా పీర్, జిలాని భాష, అబ్దుల్ మాలిక్, పవన్, కడప పార్లమెంట్ పరిధిలోని జనసేన నాయకుడు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 10 మార్చి 2025





## జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం: పిసిని చంద్రమోహన్



శతఘ్ని న్యూస్: పి. గన్నవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ విజయోత్సవ సభను విజయవంతం చేయడానికి స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పి. గన్నవరం నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. పి. గన్నవరం నియోజకవర్గానికి జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకల నేపథ్యంలో కార్యాచరణ సమన్వయకర్తలుగా నియమితులైన జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, జనసేన రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్, కరాటం సాయి, పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త బండారు శ్రీనివాసరావులు మాట్లాడుతూ.. మార్చి 14న చిత్రాడలో నిర్వహించే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ విజయోత్సవ సభను అత్యంత విజయవంతంగా నిర్వహించేందుకు నాలుగు మండలాల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం "హలో పి. గన్నవరం – చలో పిఠాపురం చిత్రాడ" పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు. మార్చి 10, 11 తేదీల్లో పి. గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో క్షేత్రస్థాయి పార్టీ కేడర్‌తో ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే విధంగా చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించేందుకు ప్రతి జనసైనికుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు, పోలవరం నియోజకవర్గ నాయకులు రవికుమార్, జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నాయకులు మెట్ట వైకుంఠరావు, గుమ్మడి శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన సంగం మండల జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ సూచనల మేరకు, ఆంధ్రప్రదేశ్ టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ ఆశీస్సులతో, సంగం మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు & ఆత్మకూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు దాడి భాను కిరణ్ ఆధ్వర్యంలో ఈరోజు ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండల బంగ్లా సెంటర్లో, పిఠాపురం లో ఈ నెల 14వ తేదీన జరగబోయే "జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం" కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్‌ను జనసేన పార్టీ సంగం మండల ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, దాడి భాను కిరణ్ మాట్లాడుతూ, "దశాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు, ఒడిదుడుకుల తర్వాత అధికార భాగస్వామ్యంతో పండగ వాతావరణంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండల జనసేన నాయకులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సంగం మండల ఉపాధ్యక్షులు చల్లా రవిచంద్ర, సంగం మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దంతాల హజరత్, సంగం మండల జనసేన పార్టీ నాయకులు యామల రాజా, రాపిన అనిల్, గుంజి జయరాజు, అహ్మద్ భాషా, నెల్లూరు వెంకటేశ్వర్లు, అవినాష్ రెడ్డి, దారా కిషోర్, వంగల్లు రాకేష్, చందు, తాజుద్దీన్, రహీం, చిరంజీవి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## టిడ్కోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

శతఘ్ని న్యూస్: దేవర్లంక–టిడ్కోగృహ సముదాయంలో ఐద్వా ఆధ్వర్యంలో "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కోనసీమ జిల్లా కార్యదర్శి టి. నాగవరలక్ష్మి మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. గృహ లబ్ది దారు ఉప్పాడ నూకరత్నం మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కోనసీమ జిల్లా అధ్యక్షురాలు ఎమ్. డి. హమీదా ఉన్నిషా, పట్టణ కమిటీ సభ్యురాలు సి. హెచ్. లావణ్య, మండల కమిటీ సభ్యురాలు కె. వెంకట లక్ష్మి, ఉప్పాడ నూకరత్నం, వి. రామలక్ష్మి, మాచర్ల. వి. లక్ష్మీ, నల్లా వెంకట లక్ష్మీ, కె. స్వర్ణ కమల, ఎమ్. రమణమ్మ, డి. వీరవేణి, ఎన్. సూర్యవతి, డి. శేషారత్నం తదితరులు పాల్గొన్నారు.



## ఆలపాటి గెలుపు కూటమికి మరొక చారిత్రాత్మక విజయం..!

శతఘ్ని న్యూస్: ఆలపాటి రాజేంద్రప్రసాద్ కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా 82319 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఐటీ వింగ్ గుంటూరు జిల్లా తరుపున రాష్ట్ర ఐటీ కో–ఆర్డినేటర్ చవ్వాకుల లీలా కోటేష్ బాబు నేతృత్వంలో దాదాపు 1000 ఓట్లు ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా నమోదు చేయించబడినట్లు తెలిపారు. సుమారు 5000 మంది గ్రాడ్యుయేట్ మిత్రులతో కలసి, మన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మద్దతు ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవరాల్లో ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ విధానంలో ప్రచారం నిర్వహించబడింది. ఆన్‌లైన్ మీటింగ్స్ ద్వారా ఎప్పటికప్పుడు ఐటీ విభాగం వారిని సన్నద్ధం చేయటం జరిగింది. ఈ విజయంలో భాగస్వాములైనందుకు జనసేన పార్టీ ఐటీ విభాగం గర్వపడుతోందని, గుంటూరు జిల్లా ఐటీ కో–ఆర్డినేటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయండి: రెడ్డి అప్పలనాయుడు

శతఘ్ని న్యూస్: కైకలూరు, పిఠాపురం జిల్లా చిత్రాడ గ్రామంలో ఈనెల 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని కైకలూరు నియోజకవర్గంలోని సీతారామ ఫంక్షన్ హాల్‌లో శనివారం రాత్రి జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి) ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త రెడ్డి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చన్నమళ్ళ చంద్రశేఖర్ హాజరై ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు అన్నారు, ఈ 11 ఏళ్ల జనసేన ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి 100% స్ట్రైక్ రేట్ సాధించడంలో పవన్ కళ్యాణ్ గారి సంకల్పం కీలకమైనదని తెలిపారు. జనసేన ఆవిర్భావ సభ ద్వారా పవన్ కళ్యాణ్ గారు శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారని ఆయన తెలిపారు. కైకలూరు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో జనసైనికులు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ పవన్ కళ్యాణ్ గారితో పనిచేయడం ఆనందంగా ఉందని, ఆయన పార్టీలో చేరిన కారణాన్ని వ్యక్తం చేశారు. కొల్లి వరప్రసాద్ (బాబి) కైకలూరు నియోజకవర్గం జనసైనికులు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 10 మార్చి 2025




# అనకాపల్లిలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సభ



శతఘ్ని న్యూస్: అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు గౌరవనీయులు కొణతాల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సభలో పాల్గొన్న వీర మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ.. వారిని శాలువాలతో సత్కరించారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ హక్కులను కాపాడుకోవాలని సూచిస్తూ, సభకు హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, గాజువాక జనసేన పార్టీ ఇంచార్జ్ కోన తాతారావుని చిత్రపటం బహుకరించి శాలువాతో సత్కరించారు. అనంతరం కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ, మార్చి 14న పిఠాపురం, చిత్రాడలో జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని హోలీ పండుగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే బీజేపీతో పొత్తు అవసరమని, కూటమి ప్రభుత్వం వల్ల రాష్ట్ర ప్రయోజనాలతో పాటు దేశ ప్రయోజనాలు కూడా సమర్థవంతంగా ముందుకు వెళతాయని తెలియజేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు పవన్ కళ్యాణ్ గారు, నారా చంద్రబాబు నాయుడు గారు చేసిన కృషికి అభినందనలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి బడ్జెట్‌లో ₹12,500 కోట్లు కేటాయించిన విషయాన్ని ప్రస్తావించారు. అమరావతి అభివృద్ధికి ₹1,500 కోట్లు బడ్జెట్ నుంచి, మరో ₹1,500 కోట్లు ప్రైవేట్ పెట్టుబడిదారుల నుంచి సమీకరించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల్లో 3,000 కి.మీ. రహదారులను నిర్మించిందని, గ్రామాల్లో వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే దానికి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వమే కారణమని వివరించారు. పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతను స్వయంగా పవన్ కళ్యాణ్ గారు తీసుకుని చేస్తున్న కృషిని ప్రశంసించారు. నక్కపల్లి ఫార్మా సెజ్‌కు రూ.2 లక్షల కోట్లు, స్టీల్ ప్లాంట్‌ను 7 మిలియన్ టన్నుల కెపాసిటీతో నిర్మించేందుకు కేంద్రం ఆమోదం తెలిపినట్లు తెలియజేశారు. విశాఖపట్నాన్ని ఐటీ సెజ్‌గా అభివృద్ధి చేసేందుకు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారు గూగుల్, టీసీఎస్, మైక్రోసాఫ్ట్ వంటి మల్టీనేషనల్ కంపెనీలతో చర్చలు జరుపుతున్నట్లు తెలియజేశారు. త్వరలో విశాఖపట్నంలో మెట్రో రైల్ ప్రాజెక్ట్ ప్రారంభం కానుందని చెప్పారు. మే నెల నుండి “తల్లికి వందనం” పథకం కింద అర్హులైన వారికి రూ.15,000, “అన్నదాత సుఖీభవ” పథకం కింద రూ.20,000 మూడుసార్లు ప్రభుత్వం అందించనుందని వివరించారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు రిసెప్షన్ కమిటీ, ఫుడ్ కమిటీ, బస్ ఇంచార్జ్‌లను నియమించాలని సూచించారు. మార్చి 13వ తేదీన సాయంత్రం 3 గంటలకు బైక్ ర్యాలీ నిర్వహించాలని, 14వ తేదీన ప్రతి గ్రామం, ప్రతి వార్డులో జనసేన పార్టీ పతాకాన్ని ఎగరవేయాలని పిలుపునిచ్చారు. సభను విజయవంతంగా నిర్వహించి, సురక్షితంగా పాల్గొని తిరిగి వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ, చివరగా జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఉద్యోగ భద్రత కల్పించండి!

**తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి**

**సామినేని ఉదయభానుకి వినతి పత్రం అందజేసిన గృహ నిర్మాణ సంస్థ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు**



శతఘ్ని న్యూస్: జగయ్యపేట పట్టణం, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను గారిని వారి స్వగృహం నందు కలిసి గృహ నిర్మాణ సంస్థ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ అంశం పై సానుకూలంగా స్పందించిన ఉదయభాను, త్వరలో గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గారి ద్వారా సమస్యలను పరిష్కరించే విధంగా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షులు శేషం తిరుపతిరావు, పి. బుజ్జి బాబు, బి రామారావు, ఎం మహేష్ బాబు, షాక్ మొహమ్మద్, కె ప్రశాంత్ రాయ్, ఆర్ శ్రీకాంత్. వి నాగరాజు, కె నాగరాజు పాల్గొన్నారు. అవుట్ సోర్సింగ్ సిబ్బంది వారి వినతి పత్రం వివరములు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తమ వినతి పత్రంలో మా కార్పొరేషన్ స్థాపించి మా కుటుంబంలో వెలుగులో నింపిన మహనీయుడు కూడు, గుడ్డ నినాదం తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం తో ఆనాడు 1983లో పక్కా గృహాలకు సేకరించి మా కార్పొరేషన్ స్థాపించారని తెలిపారు. 19 సంవత్సరాలు నుండి చాలీచాలని జీతంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. మాకు ఒక్కసారిగా 2017 లో నాలుగు వేల రూపాయలు జీతం నుంచి 15,500 వరకు అందించిన ఘనత చంద్రబాబు నాయుడుదే అని తెలిపారు. ప్రస్తుతము సదురు సంస్థ నందు 80 శాతం మంది ఉద్యోగులు రిటైర్మెంట్ పొంది ప్రస్తుతం 20 శాతం మంది పర్మినెంట్ ఉద్యోగులతోను మిగిలిన ఖాళీలలో ఔట్సోర్సింగ్ సిబ్బందితో పనిచేయుచున్నారు. మేము గతంలో అనగా 2014-2019 మధ్యకాలంలో గృహ నిర్మాణ సంస్థలో మండలానికి ఒక వర్క్ ఇన్స్పెక్టర్ మరియు ఒక డిఈఓ మాత్రమే ఉండి ఒకటి 6,29,989 గృహములను నిర్మాణం చేయగలిగారు. గత ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ ద్వారా మండలానికి 14 లేదా 15 మంది సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ద్వారా 11,59,407 గృహములు మాత్రమే నిర్మాణం చేయగలిగినారు. మేము క్షేత్రస్థాయిలో ప్రజలను కలిసి వారికి అవగాహన కల్పించి గృహనిర్మాణం చేయించడంలో అనుభవం కలిగి ఉన్నాము కాబట్టి గతంలో 2014-2019 కాలములో మేము విధులు నిర్వహించినట్లుగా ఆ యొక్క విధులు మాకు ఇప్పించవలసిందిగా తమరిని మిక్కిలిగా కోరుచున్నాము. మేము గత 18 సంవత్సరముల నుండి ఈ సంస్థను నమ్ముకుని పనిచేయుచున్న వర్క్ ఇన్స్పెక్టర్లు, డిఇఓలు, ఐ టి మేనజర్లు, మరియు ఇతర క్యాడర్ లలో రాష్ట్ర వ్యాప్తముగా 2600 మంది సిబ్బంది అవుట్ సోర్సింగ్ విధానములో అతి తక్కువ జీతాలతో నేటికి రు 16411/-మాత్రమే తీసుకుంటూ.. మేము మాయొక్క భార్య పిల్లలు మరియు వృద్ధాప్యంలో ఉన్న తల్లితండ్రులతో జీవనము సాగిస్తున్నాము బయట మార్కెట్లో నిత్యావసర ధరలు బాగా పెరిగి మేము మా యొక్క కుటుంబములను పోషించుకొనుట కష్టముగా మారినది కావున తమరు మా యందు దయఉంచి నందమూరి తారక రామారావు గారు స్థాపించిన మా కార్పొరేషన్ అంతరించిపోకుండా మిమ్మల్ని హౌసింగ్ కార్పొరేషన్ ఉద్యోగులుగా గుర్తించి మా భాద్యతలు మాకు ఇపించగలరని మాకు ఉద్యోగ భద్రత కలిపించాలి అని మా యందు దయవుంచి నందమూరి తారక రామారావు స్థాపించిన మా కార్పొరేషన్ అంతరించిపోకుండా మమ్మల్ని హౌసింగ్ కార్పొరేషన్ ఉద్యోగులుగా గుర్తించి మా బాధ్యతలు మాకు ఇప్పించగలరని మరియు వర్క్ ఇన్స్పెక్టర్లు, ఐటి మేనేజర్లు ఔట్సోర్సింగ్ సిబ్బందిని హెచ్ ఆర్ విధానం లేదా కాంట్రాక్టు లోకి మార్పు చేసి న్యాయం చేయాలని సామినేని ఉదయభానుని కోరారు. మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకములకు అర్హులుగా గుర్తించాలని తెలిపారు. మేము మా కుటుంబాలు ఎప్పుడు కూడా తమరికి మరియు తమ కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలియజేశారు.

## సామినేని సమక్షంలో జనసేనలోకి కొత్త చేరికలు

శతఘ్ని న్యూస్: విజయవాడ ఆటోనగర్ మరియు పలు డివిజన్లకు చెందిన ఏ రాజకీయ పార్టీలకు ఇప్పటివరకు అనుబంధం లేకుండా ఉన్న కొంతమంది జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆలోచనలు, ఆశయాలకు ఆకర్షితులై జనసేనలో చేరారు. ఈ చేరికలు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను నాయకత్వాన్ని బలపరిచేలా జరిగాయి. ఈ కార్యక్రమం కొండవీటి ఈశ్వరరావు ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలోని ఉదయభాను స్వగృహంలో నిర్వహించబడింది. జనసేన పార్టీలోకి చేరిన కొత్త సభ్యులను సాదరంగా కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, విజయవాడ నగరంలో జనసేన పార్టీ మరింతగా క్షేత్రస్థాయిలో బలపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బడిత శంకర్, 15వ డివిజన్ జనసేన అధ్యక్షులు గాదిరెడ్డి అమ్ములు.




## ఉత్సవం చేసుకుందాం రా... అని పిలుపునిచ్చిన ఏపీ శివయ్య



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ 11 సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణం చేసి ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని అవమానాలు చీత్కారాలు భరించి ఈరోజు భారతదేశ రాజకీయ చరిత్రలో నభూతో నా భవిష్యత్ అనే విధంగా విజయాన్ని సాధించిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ నాయకులకు, జనసైనికులకు, వీరమహిళలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సేవలు ఈ రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత అవసరం అని తెలిపారు. చరిత్రలో పవన్ కళ్యాణ్ లాంటి అరుదైన నాయకుడిని రాజకీయంగా కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రజల మీద ఉంటుందని, అదేవిధంగా జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు మరింత ఉత్సాహంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, మార్చ్ 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.


జనసేన పార్టీ


నా సేన కోసం
నా వంతు
WHAT INSPIRED YOU TO DONATE TO JANASENA PARTY
PLEASE SCAN TO
DONATE
మీ విరాళాన్ని ఈ క్రింద ఇచ్చిన QR కోడ్ లేదా
క్రింది లింక్ ద్వారా అందించండి.
https://donations.janasenaparty.org
Beneficiary Name: JanaSena Party
Beneficiary Account No: 99933357111555
IFSC Code : HDFC0002413
HDFC Bank SWIFT Code: HDFCINBB
ప్రపంచ దేశాల NRI కలయిక
JSP GLOBAL TEAM
శతఘ్ని న్యూస్